గవర్నర్‌కు ఆహ్వానం



ప్రత్యేక సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

గన్‌ఫౌండ్రీ: నవంబర్‌లో నిర్వహించనున్న ఇనిస్టిట్యూట్ ఫర్ దివ్యాంగ్ 25వ వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావాలని ఆ సంస్థ అధ్యక్షురాలు పద్మావతి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను గురువారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగుల కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని, జాతీయ అవార్డు పొందిన కళాకారులు, క్రీడాకారులకు ప్రత్యేక పెన్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సంస్థకు చెందిన ప్రత్యేక సావనీర్‌ను గవర్నర్ ఆవిష్కరించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న వీహెచ్‌పీ నాయకులు రావినూతల శశిధర్ తదితరులు

సుల్తాన్‌బజార్: జైనూర్ ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. కోఠిలోని రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, రాష్ట్ర ప్రచార ప్రముఖ పగుడాకుల బాలస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీతారామ్మోహన్ రెడ్డి మాట్లాడారు.

ఆటోలో ఒంటరిగా వెళ్తున్న మహిళపై లైంగిక దాడికి యత్నించగా ఆమె ప్రతిఘటించడంతో బండరాళ్లతో చంపాలని చూడడం అత్యంత హేయమన్నారు. రాష్ట్రంలో గిరిజనులపై దాడులు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఓట్ల కోసం పాకులాడడం సిగ్గుచేటు అన్నారు. 1 / 70 యాక్ట్ అమల్లో ఉన్న ప్రాంతాల్లో గిరిజన ఆస్తులను ముస్లింలు ఎలా కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే అక్కడి నుంచి ముస్లింలను ఖాళీ చేయించి గిరిజన ఆస్తులను కాపాడాలని కోరారు. సమావేశంలో వీహెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, రాష్ట్ర సహ ప్రముఖ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్నబావిని పరిశీలించిన డీసీపీ



పరిశీలిస్తున్న డీసీపీ స్నేహ మెహ్రా

చాంద్రాయణగుట్ట: గణనాథుల విగ్రహాలను నిమజ్జనం చేయనున్న పాతబస్తీ జంగమ్మెట్‌లోని రాజన్న బావిని దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రా గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా క్రేన్ ఏర్పాటు, నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక ఛత్రినాక పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి పలు సూచనలు చేశారు. అంతకుముందు ఆమె ఛత్రినాక పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్, సెక్టర్ ఎస్‌లతో సమావేశమయ్యారు. నగరంలోనే అత్యధికంగా 700కు పైగా విగ్రహాలు ప్రతిష్ఠించే పోలీస్‌స్టేషన్ కావడంతో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ షేక్ జహంగీర్, ఛత్రినాక ఏసీపీ సీహెచ్.చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా టీఎన్జీఓస్

అబిడ్స్: వరద బాధితుల కోసం టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం.ముజీబ్ హుస్సేన్ ప్రభుత్వ ఉద్యోగుల తరఫున ఒక్కరోజు మూల వేతనాన్ని ప్రకటించడం ఎంతో అభినందనీయమని టీఎన్జీఓస్ హైదరాబాద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కేఆర్.రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, రవికుమార్ పేర్కొన్నారు. గురువారం టీఎన్జీఓస్ నగర కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో బాల్‌రాజ్, భాస్కర్, కుర్రాడి శ్రీనివాస్, శ్రీధర్, కృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కిషన్‌రావు తదితరులు

గన్‌ఫౌండ్రీ: ఆచార్య అనుమాండ్ల భూమయ్య రచనలు స్ఫూర్తిని రగిలిస్తాయని ప్రొఫెసర్ టి.కిషన్‌రావు అన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, పాల్కురి పీఠం ఆధ్వర్యంలో భూమయ్య రచించిన సీతాన్వేషణం పుస్తకావిష్కరణ సభను గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ కవి డాక్టర్ మురళీధర్‌రావు, కరీంనగర్ ఎండీ వేముల శ్రీనివాస్, ఓయూ ప్రొఫెసర్ నిత్యానందరావు కవిసంధ్య సంపాదకులు శిఖామణి, కిన్నెర కార్యదర్శి రఘురాం తదితరులు పాల్గొన్నారు.

ప్రదీప్‌కుమార్‌రెడ్డికి సన్మానం

అబిడ్స్: టీసీటీఎన్‌జీటీసీఏ రాష్ట్ర అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్ రెడ్డి ఉప వాణిజ్య పన్నుల అధికారిగా (డీసీటీఓ)గా ప్రమోషన్ పొంది గురువారం డివిజన్ ఏడీసీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రహ్మత్ అలీ, అసోసియేట్ అధ్యక్షుడు హరిప్రసాద్, కోశాధికారి దేవులపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మధు, నాయకులు ఆయనను సత్కరించి అభినందనలు తెలిపారు.



ప్రదీప్‌కుమార్ రెడ్డిని సన్మానిస్తున్న రహ్మత్ అలీ, దేవులపల్లి శ్రీవాసరావు

మాజీ ఎమ్మెల్యే శివలాల్ వర్ధంతి



నివాళులర్పిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి, జితేందర్ సింగ్, లాల్‌సింగ్

అబిడ్స్: ధూల్‌పేట్‌లో మాజీ ఎమ్మెల్యే శివలాల్ 42వ వర్ధంతిని ఆయన కుమారుడు జితేందర్ సింగ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ లాల్‌సింగ్, లోధ్‌క్షత్రియ అధ్యక్షుడు మహేశ్ సింగ్, మాజీ కార్పొరేటర్లు పరమేశ్వరీ సింగ్, అనిల్‌సింగ్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. లోధ్‌కులస్తుల సంక్షేమం, ప్రజల అభ్యున్నతికి శివలాల్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో రిలయన్స్ హైటెక్ స్కూల్ విద్యాసంస్థల కార్యదర్శి జితేందర్ సింగ్, గోకరన్‌సింగ్, చంద్రశేఖర్, రణవీర్ సింగ్ శైలేందర్ సింగ్, బల్‌దేవ్ సింగ్, కేవల్ సింగ్, రమేశ్ సింగ్, నితీన్, శైలేందర్ సింగ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలకు గట్టి బందోబస్తు



సీహెచ్ చంద్రశేఖర్, ఛత్రినాక ఏసీపీ

చాంద్రాయణగుట్ట: గణేశ్ నవరాత్రులకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఛత్రినాక ఏసీపీ సీహెచ్.చంద్రశేఖర్ తెలిపారు. గురువారం ఆయన సాక్షితో మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని ఛత్రినాక, శాలిబండ, మొఘల్‌పురా పోలీస్‌స్టేషన్ల పరిధిలో దాదాపు వెయ్యి విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారన్నారు. సరిపడా బందోబస్తు ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతోనే మండపాల ఏర్పాటుకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించామన్నారు. ప్రస్తుతం వెయ్యి మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, నిమజ్జనానికి అవసరమైతే అదనపు బలగాలు వస్తాయన్నారు. ప్రజలందరూ శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.

జియాగూడలో పాము కలకలం

జియాగూడ: జియాగూడలోని ఇమాంపురాలో గల ఓ ఇంట్లోకి తెల్లవారుజామున తాచుపాము దూరింది. అనుమానం వచ్చిన వెంటనే గది తలుపును మూసి స్థానిక కాంగ్రెస్ నాయకుడు మహేశ్‌బాబుకు తెలుపగా ఆయన ఫ్రెండ్స్ స్నేక్ సొసైటీ సభ్యుడు ఘటనా స్థలానికి చేరుకుని పట్టుకున్నారు. మూసీ నది దగ్గరగా ఉండడంతో తరచూ పాములు వస్తున్నాయని స్థానిక బస్తీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



పాముతో ఫ్రెండ్స్ స్నేక్ సొసైటీ సభ్యుడు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

- విద్యార్థులే ఉపాధ్యాయులు, అధ్యాపకులుగా బోధన
- టీచర్లు, లెక్చరర్లకు ఘన సన్మానం



జియాగూడ కాకతీయ స్కూల్ వేడుకల్లో ప్రిన్సిపాల్ వికాస్‌చంద్ర తదితరులు



ఇంద్రాణి మహా విద్యాలయలో డైరెక్టర్ మిథిలేష్ కుమార్‌కు సన్మానం..

సుల్తాన్‌బజార్: కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ విజ్జులత ఆధ్వర్యంలో పలువురు విశ్రాంత అధ్యాపకులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గురువు లేనిదే విద్యార్థికి సరైన శిక్షణ ఉండదని, గురువులను సత్కరించుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ సరస్వతమ్మ, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ లోక పావని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్స్‌ను సత్కరించారు.

ప్రభుత్వ సిటీ కళాశాలలో..

చార్మినార్: ప్రభుత్వ సిటీ కళాశాలలో విద్యార్థులే వక్తలుగా అధ్యాపకులు ప్రేక్షకులుగా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం, సావిత్రీ బాయి సంఘ సంస్కరణ కృషి, ప్రాచీన కాలంలో గురువు పాత్ర, సమాజంలో గురుశిష్య సంబంధాలు, డిజిటల్ ఎడ్యుకేషన్ తదితర అంశాలపై విద్యార్థులు విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. సదస్సులో కె.హర్షిత, జి.నాగరాజు, సమ్రీన్ బేగం, స్వాతి, అబ్దుల్, ఖయ్యూం, చిక్కొంంద్ర రవి, ప్రకాశ్, లావణ్య, కృష్ణవేణి తదితర విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో నిర్వహణ సామర్థ్యాలు పెంచుకోవచ్చని అభిప్రాయపడ్డారు. డా.కోయి కోటీశ్వర రావు, డా.కాకునూరు సూర్యనారాయణ మూర్తి, డా.జె.నీరజ, డా.ఝాన్సీ, డా.సుజాత అజ్మీరా తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

గురువుకు ప్రత్యామ్నాయం లేదు..

చార్మినార్: విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంత విస్తరించినా గురువుకు ప్రత్యామ్నాయం లేదని ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాలభాస్కర్ అన్నారు. కళాశాల ఐక్యూఏసీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వివిధ సబ్జెక్టుల్లో మూడు దశాబ్దాలుగా విశిష్ట సేవలందిస్తున్న అధ్యాపకులు డా.ఐజాజ్ సుల్తానా, డి.లతారాణి డా.అనంత లక్ష్మి, డా.రమాదేవి, టి.వేదావతి, ప్రసాద్ బాబును ఆయన సన్మానించారు. కార్యక్రమంలో డా.నీరజ, డా.వినోదిని, డా.ఝాన్సీ, డా.చిత్తరంజన్, డా.రవి కుమార్, డా.కోయి కోటేశ్వర రావు, డా.ఆది రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



గురువులను సత్కరిస్తున్న వీసీ విజ్జులత తదితరులు

జియాగూడలోని పలు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో..

జియాగూడ: జియాగూడలోని పలు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలు బోధించారు. ఈ సందర్భంగా జియాగూడ కాకతీయ టెక్నో స్కూల్‌లో ప్రిన్సిపాల్ వికాస్‌చంద్రను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో జి.ప్రసన్న లత, సుమీద, వందన తదితరులు పాల్గొన్నారు. అలాగే డోర్‌బస్తీలోని ఇంద్రాణి మహా విద్యాలయంలో స్కూల్ డైరెక్టర్ ఎం.మిథిలేష్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఇన్‌చార్జి శ్వేత, శిరీష, మీనాక్షి, సరిత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండ రిసాలబజార్‌లోని కళాశాలలో..

గోల్కొండ: గోల్కొండ రిసాలబజార్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి.మాధవి విద్యార్థులు అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొఘల్‌పురాలోని ఉర్దూఘర్‌లో..

చార్మినార్: మొఘల్‌పురాలోని ఉర్దూఘర్‌లో జమియతుల్-మోమినాత్ విద్యార్థులతో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయుల శిక్షణతోనే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తయారవుతారన్నారు. కార్యక్రమంలో మొఘల్‌పురా ఇన్‌స్పెక్టర్ పి.నాగదుర్గా ప్రసాద్, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

గౌలిపురాలోని జ్ఞాన భారతి మోడల్ స్కూల్‌లో..

గౌలిపురా: గౌలిపురాలోని జ్ఞాన భారతి మోడల్ స్కూల్‌లో విద్యా సంస్థల ఉపాధ్యక్షురాలు మిథిలా కుమారి 52 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త, ప్రిన్సిపాల్ వి.ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు రమాదేవి, లక్ష్మీ నాగకుమారి, ప్రసన్న లక్ష్మి, జయలక్ష్మి, నిర్మల, స్నేహలత, మంజుల, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సెయింటాన్స్ పాఠశాలలో..

విజయనగర్‌కాలనీ: విజయనగర్‌కాలనీ సెయింటాన్స్ గర్ల్స్ హైస్కూల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రోజీ ప్రాన్సిస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏక్తా జనశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ..

యాకుత్‌పురా: ఏక్తా జనశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఎయిడెడ్ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య, ఉపాధ్యాయురాలు, రామలక్ష్మి, సుమలత, శ్రీవాణి, కల్పనను ఫౌండేషన్ అధ్యక్షుడు రాజేశ్‌యాదవ్, సభ్యులు సన్మానించారు.



గోల్కొండ బాలికల బీజేఆర్ బాలికల జూనియర్ కళాశాలలో..



మాట్లాడుతున్న దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రా



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జ్ఞాన భారతి విద్యా సంస్థల ఉపాధ్యక్షురాలు మిథిలా కుమారి..


సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

చార్మినార్: షాపుల వద్ద సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని దక్షిణ మండలం అదనపు డీసీపీ షేక్ జహంగీర్ సూచించారు. గుల్జార్ హౌజ్ బంగారం వ్యాపారులతో గురువారం రాత్రి చార్మినార్లోని మహదేవ్ మందిరం హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏమైనా అవాంఛనీయ ఘటనలు జరిగేతే నిందితులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. కార్యక్రమంలో చార్మినార్ ఏసీపీ చంద్రశేఖర్, చార్మినార్ ఇన్‌స్పెక్టర్ కమతం చంద్రశేఖర్, జ్యువెల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వ్యాపారులు పాల్గొన్నారు.

మైనర్‌తో యువకుడు

అఫ్జల్‌గంజ్: మైనర్ బాలికను లాడ్జికి తీసుకువచ్చిన ఓ యువకుడితో పాటు లాడ్జి నిర్వాహకుడిని పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. అఫ్జల్‌గంజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చార్మినార్ ప్రాంతానికి చెందిన షేక్ ఫహీమ్ (20) ఓ మైనర్ బాలికను తీసుకుని అఫ్జల్‌గంజ్ ప్రాంతంలోని ఓ లాడ్జికి వెళ్లాడు. సదరు నిర్వాహకులు వారి నుంచి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు అడగకుండానే గదిని కేటాయించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని యువకుడిని, నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మాజీ రాష్ట్రపతికి ఘన నివాళి



నివాళులర్పిస్తున్న మనీలాల్‌షా తదితరులు

అఫ్జల్‌గంజ్: గాంధీభవన్‌లో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి మనీలాల్‌షా, రాష్ట్ర నాయకులు ప్రేమ్‌లత అగర్వాల్, భాస్కర్, సతీశ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మట్టి గణపతుల పంపిణీ



గోల్కొండ: గుడిమల్కాపూర్ చౌరస్తా వద్ద గుడిమల్కాపూర్ మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాశ్ గురువారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఆయన వెంట పలువురు నాయకులు, స్థానికులు ఉన్నారు.

వాటర్‌బోర్డులో అక్రమాలపై విచారణ జరపండి



వాటర్‌బోర్డు ఈడీకి మెమొరాండం అందజేస్తున్న శ్రీనివాస్

గన్‌ఫౌండ్రీ: పదేళ్లుగా వాటర్‌బోర్డులో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోల్కం శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు వాటర్‌బోర్డు ఈడీ మయాంక్ మిట్టల్‌ను గురువారం కలిసి మెమొరాండం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొన్నేళ్ల క్రితం అప్పటి వాటర్‌బోర్డు ఎండీ ఏఎంఎస్ విధానం అమలు చేయడంతో వందలాది మంది కాంట్రాక్టర్లు రోడ్డు పాలయ్యారన్నారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు దృష్టికి సైతం తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. త్వరలో వాటర్‌బోర్డు ఎండీ అశోక్‌కుమార్‌ను కలిసి అధికారుల తీరుపై ఫిర్యాదు చేస్తానన్నారు.

ఉత్తమ పురస్కారాల స్వీకరణ



పురస్కారం చూపుతున్న డాక్టర్ అరుణ్‌కుమార్



విజయ్‌భాస్కర్‌కు అవార్డు అందజేస్తున్న డీఈఓ రోహిణి

నాంపల్లి: ఇందిరాప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.అరుణ్‌కుమార్ రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక పురస్కారాన్ని అందుకున్నారు. గురువారం రవీంద్రభారతీలో జరిగిన సత్కార సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా స్వీకరించారు. దీంతో ఆయనకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర ముఖర్జీ అభినందనలు తెలియజేశారు.

తెలుగు ఉపాధ్యాయుడికి అవార్డు ప్రదానం

యాకుత్‌పురా: శాలిబండ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ ఎస్. విజయ్ భాస్కర్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. గురువారం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిణి రోహిణి, విద్యాశాఖాధికారులు విజయ్ భాస్కర్‌కు అవార్డును అందజేశారు. దీంతో విజయ్ భాస్కర్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరినారాయణ, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచిగా నిలబడాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

సాక్షి,సిటీబ్యూరో: సమాజానికి దిక్సూచిగా ఉపాధ్యాయులు నిలబడాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బషీర్ బాగ్ భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై హైదరాబాద్ జిల్లాలోని 99 మంది ఉపాధ్యాయులకు అవార్డులను అందించి సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ చదువును మించిన ఆస్తి లేదని, విద్య ఆర్జించడంలో తల్లిదండ్రులు, గురువుల పాత్ర ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో డీఈవో రోహిణి పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నాంపల్లి: ఇందిరాప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో 2024-25వ విద్యా సంవత్సరానికి సంబంధించి అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంగ్లం, తెలుగు, జువాలజీ, బయో టెక్నాలజీ, ఫిజిక్స్, చరిత్ర (ఇంగ్లీషు మీడియం), బీసీఏ, పొలిటికల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సబ్జెక్టుల్లో బోధించేందుకు ఆసక్తి గల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 12వ తేదీన ఉదయం 11 గంటలకు నాంపల్లిలోని ఇందిరాప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హైదరాబాద్‌లో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. పీజీలో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం ఉంటే సరిపోతుందని తెలిపారు. అలాగే సంబంధిత సబ్జెక్టుల్లో నెట్, స్లెట్, సెట్, పీహెచ్‌డీ గల వారికి ప్రాధాన్యత ఉంటుందని, అలాగే బోధనా అనుభవం గల వారికి వెవేయిటేజీ ఇస్తామని తెలిపారు.

కష్టపడేవారికే గుర్తింపు



కట్ల అశోక్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

గోల్కొండ: పార్టీలో కష్టపడేవారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని కార్వాన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ కట్ల అశోక్ అన్నారు. కార్వాన్‌లో పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు ఆయనను కలిసి గురువారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లల్లో ప్రధాని మోడీ తన సమర్థవంతమైన పాలనతో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



గోల్కొండ: టోలిచౌకీ మెరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నదని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జఫర్ హుస్సేన్ మేరాజ్, కార్పొరేటర్

యాకుత్‌పురా: తలాబ్‌చంచలం డివిజన్‌లోని అమన్‌నగర్-బీ బస్తీలో యాకుత్‌పురా ఎమ్మెల్యే జఫర్ హుస్సేన్ మేరాజ్ కార్పొరేటర్ డాక్టర్ సమీనా బేగంతో కలిసి గురువారం తాగునీటి పైపులైన్ పనులను ప్రారంభించారు. అనంతరం బస్తీలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయనతో పాటు మజ్లిస్ నాయకులు, జలమండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.